




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శుక్రవారం 05 సెప్టెంబర్ 2025

వైఎస్ఆర్ కడప

పేజీలు - 08


## లక్ష్యం మేరకు అభివృద్ధి పనులు
# పూర్తి చేయాలి
### జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను నిర్దేశిత లక్ష్యం మేరకు.. పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం రాష్ట్ర రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో.. ఎంఐ ట్యాంకులు, గ్రౌండ్ వాటర్, సానుకూల ప్రజా దృక్పథం, ఏజెంట్ స్పేస్ కోసం డాక్యుమెంట్ అప్‌లోడ్, యూరియా లభ్యత, ధర నిర్ణయం, పిఎం కుసుమ్, సీబీజీ మొక్కలు, సౌర,పవన ప్రాజెక్టులుకు సంబంధించిన భూ సమస్యలు, స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీ రావు, సమాచార పౌర సంబంధాల..మిగతా 2వపేజీలో

## ప్రజా సమస్యల పట్ల...
# పోరాడుతూనే ఉంటాం

- ఉల్లి చీనీ రైతులకు ప్రభుత్వం గిట్టుబాటు కల్పించాలి
- కూటమి ప్రభుత్వంలో రైతులకు కన్నీటి కష్టాలు
- సూపర్ సిక్స్ పథకాలు విఫలం
- ప్రజాదర్బార్‌లో ఎంపీ అవినాష్ రెడ్డి



**పులివెందుల, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పట్ల అనునిత్యం పోరాడుతూనే ఉంటామని, కూటమి ప్రభుత్వంలో రైతులకు కన్నీళ్లు కష్టాలే తప్ప, ఉల్లి చీని రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిట్టుబాటు ధర కల్పించాలని, ఎన్నికల హామీలు ఇచ్చినటువంటి సూపర్ సిక్స్ పథకాలను చంద్రబాబు గాలికి వదిలేశారని పూర్తిగా విఫలమయ్యారని, ..మిగతా 2వపేజీలో





# తమ్ముళ్ళ..
# అసంతృప్తి!

- నామినేటెడ్ పదవుల కేటాయింపుపై రగుతున్న జిల్లా నేతలు
- తాజాగా జిల్లాకు ఐదు డైరెక్టర్ పోస్టులు
- కడప హరిప్రసాద్‌కు వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పోస్టు
- పదవిని తిరస్కరించిన హరిప్రసాద్..
- జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే ఆర్. మాధవీరెడ్డికి లేఖ
- తమ సామాజిక వర్గాన్ని అవమానిస్తున్నారని బలిజ నేతల నిరసన..
- ఇప్పటికీ పదవి స్వీకరించని బచ్చల పుల్లయ్య
- ఒక్క రాష్ట్రస్థాయి చైర్మన్ పోస్టు జిల్లాకు కేటాయించకపోవడంపై టీడీపీ నేతల్లో విస్మయం

**కడప బ్యూరో - మేజర్‌న్యూస్**

జిల్లా తెలుగు తమ్ముళ్ళు అసంతృప్తితో రగిలిపోతున్నారు. నామినేటెడ్ పోస్టుల భర్తీలో తమకు సరైన గుర్తింపు లభించడం లేదనే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాకు ఎందుకు ప్రాధాన్యత ఇవ్వడం లేదనే ఆక్రోషంతో ఉన్నారు. ఇచ్చిన ఒకటిఅరా కూడా తమ స్థాయికి తగ్గ పదవులు ఇవ్వలేదని నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ పోస్టులను తిరస్కరిస్తున్నారు. ఇప్పటికే ప్రొద్దుటూరుకు చెందిన మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య కూడా తనకు కేటాయించిన డైరెక్టర్ పదవిని స్వీకరించలేదు. తాజాగా కడప నగర టీడీపీ నేత బి.హరిప్రసాద్ తనకు అధిష్టానం కేటాయించిన ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పదవిని తోసిపుచ్చారు. ఆమేరకు గురువారం పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డికి లేఖ రాశారు. తనకు ఆ పదవి అక్కర లేదని స్పష్టం చేశారు. వాస్తవానికి నామినేటెడ్ పోస్టుల భర్తీలో కడప జిల్లా నేతలకు సరైన ప్రాధానత్య దక్కడం లేదని బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికి భర్తీ చేసిన కార్పొరేషన్లలో కడప జిల్లాకు ఒక్కటి కూడా రాష్ట్రస్థాయి చైర్మన్ పదవి దక్కకపోవడాన్ని వారు గుర్తు చేస్తున్నారు. తాము పదవులకు అర్హులం కాదా? అంటూ ప్రశ్నిస్తూ విస్మయం వ్యక్తం చేస్తున్నారు. మిగతా 2పేజీలో



### ఆ పదవి స్వీకరించలేను..

## అధ్వానంగా
# గ్రామీణ రోడ్లు



వార్త 7పేజీలో

## బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా
# నరిశెట్టి సుప్రజ

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్..**

బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా బద్వేల్ నియోజకవర్గ పరిధిలోని పోరుమామిళ్ల పట్టణానికి చెందిన భారతీయ జనతా పార్టీ చెందిన బిజెపి మండల అధ్యక్షుడు నాగేంద్ర సతీమణి నరిశెట్టి సుప్రజను కూటమి ప్రభుత్వం అధికారికంగా బుధవారం బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా ప్రకటించింది. ఈ సందర్భంగా బద్వేల్ ..మిగతా 3వపేజీలో



## ప్రజా సమస్యల పట్ల పోరాడుతూనే ఉంటాం

(మొదటి పేజీ తరువాయి)



వైకాపా నాయకులు కార్యకర్తలు పార్టీని నమ్ముకున్న వారు ఎవరు అధైర్యపడవద్దని వైకాపా మీకు అన్ని విధాల అండగా ఉంటఉంటుందని ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎంపీ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం తన నివాసం వద్ద ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ప్రజలకు, మహిళలకు మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం హామీలు నెరవేర్చడంలో విఫలమైందన్నారు. ఎన్నికల ముందు చెప్పిన హామీలు నత్తనడకన నడుస్తున్నాయని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం గద్దెనెక్కి 14 నెలలు అయినా కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. విద్యార్థులను, నిరుద్యోగులను నిలువెత్తున మోసం చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. కూటమి నాయకులు చెప్పిన మాయమాటలు నమ్మి వెన్నుపోటు ప్రభుత్వాన్ని గద్దెనెక్కించిన రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారన్నారు. అంతకు ముందుగా పులివెందులనియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయననుకలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావాదానంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో శరవాణిలో మాట్లాడి పరిష్కరింపజేశారు.

## లక్ష్యం మేరకు అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

శాఖ డైరెక్టర్ హిమాన్షు శుక్ల, ఆర్టీజీఎస్ సిఇఒ ప్రఖర్ జైన్, నెడ్ క్యాప్ ఎండి కమలాకర్ బాబు, తదితర అధికారులు నేరుగా హాజరు కాగా... రాష్ట్ర జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్, పలువురు కలెక్టర్లు వర్చువల్ గా పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు జేసీ అదితి సింగ్ హాజరయ్యారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి సూచనల మేరకు.. జిల్లాలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను నిర్దేశిత లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నారు. ఈ విషయంలో అన్ని శాఖల జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై క్రమం తప్పకుండా మీటింగ్స్ నిర్వహించాలన్నారు. ప్రస్తుతం.. వర్షాలు కురుస్తున్నందున జిల్లా అంతట పరిశుభ్రత కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని, తడి పొడి చెత్తలపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల ప్రదానం కు సంబంధించి.. ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రస్తుతం తరచూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో.. స్థానిక జలవనరులను సంరక్షించుకునే చర్యలను చేపట్టాలన్నారు. భూగర్భ జల వనరులను పెంపొందించడంతో పాటు, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను పూర్తిగా నింపే చర్యలను చేపట్టాలన్నారు. జిల్లాలో ఎలాంటి ఎరువుల కొరత లేదని, ఖరీఫ్ సీజన్ కు తగినంత ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. అన్ని దేవాలయాల్లో కనీస వసతుల కల్పన ఖచ్చితంగా అమలయ్యేలా దేవాదాయశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ రంగంలో సౌరశక్తి వినియోగాన్ని ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పీఎం కుసుమ్ యోజన పథకంను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయలన్నారు. ఈ పథకం ద్వారా రైతులు సోలార్ పంపులు ఏర్పాటు, గ్రిడ్-కనెక్టెడ్ సోలార్ పవర్ ప్లాంట్లను నెలకొల్పడం ద్వారా వ్యవసాయ ఖర్చులను తగ్గించి.. రైతులకు అదనపు ఆదాయం చేకూర్చేలా సంబంధిత వ్యవసాయ, నెడ్ క్యాప్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల ఎంపికపై సంబంధిత శాఖల అధికారులు దృష్టి సారించాలన్నారు. అందులో భాగంగా.. స్వచ్ఛ ఎన్జీవోలు, స్వచ్ఛ ప్రభుత్వ అధికారులు, స్వచ్ఛ గురుకులాల ను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అలాగే అభివృద్ధి కార్యక్రమాల పర్ఫార్మెన్స్ రిపోర్టును ప్రతి రోజూ తప్పని సరిగా సమర్పించాలన్నారు. ప్రజలకు ఉత్తమ సేవలందించడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని, ప్రభుత్వ సేవలు అందించడంలో ప్రజల నుంచి సానుకూలత పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీవో హజరతయ్య, కెఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తమ్ముళ్ళ అసంతృప్తి!

(మొదటి పేజీ తరువాయి)

కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చేందుకు కష్టపడిన నేతలను గుర్తించి వారికి సమున్నత స్థానం కల్పించాలని భావించారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్. ఈ క్రమంలో పలు విడతలుగా రాష్ట్ర స్థాయి కార్పొరేషన్లకు చైర్మన్లను, పాలక వర్గాలను ప్రభుత్వం నియమించింది. జిల్లా స్థాయిల్లో సహకార బ్యాంకులు, డీసీఎంఎస్‌లు, దేవస్థాన కమిటీలు, మార్కెట్ కమిటీలకు కూడా పాలక వర్గాలను నియమిస్తున్నారు. అన్ని జిల్లాల్లో పార్టీ కోసం కష్టపడిన నేతలకు రాష్ట్ర స్థాయి పదవులు దక్కాయి. కానీ ఎందుకో విభజిత కడప జిల్లా నేతలకు పదువుల పంపిణీలో అన్యాయం జరుగుతోందనే వాదన బలంగా వినిపిస్తోంది. నామినేటెడ్ పదవుల భర్తీకి సంబంధించి గత నెల విడుదల చేసిన 31 కార్పొరేషన్ల చైర్మన్ల జాబితా చూసినా.. తాజాగా 11 కార్పొరేషన్లకు డైరెక్టర్ పోస్టుల భర్తీ చూసినా ఇది స్పష్టంగా అర్థమవుతుంది. గతేడాది జూన్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల తర్వాత తొలి విడతగా సెప్టెంబరు 24న నామినేటెడ్ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టింది. తొలి విడతలో 20 కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించింది. ఇందులో కడప జిల్లాకు ఒరిగింది శూన్యం. కేవలం రెండు డైరెక్టర్ పదవులు మాత్రమే దక్కాయి. ఇందులో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య ఆ పదవిని తిరస్కరించారు. ఆ జాబితాపై జిల్లా వ్యాప్తంగా తీవ్ర అసంతప్తి కనిపించింది. అయితే భవిష్యత్తులో తమకు తప్పకుండా అవకాశం లభిస్తుందని జిల్లా నేతలు ఆశించారు. అందులో ప్రధానంగా పొత్తులో భాగంగా తమ శాసనసభ సీటును త్యాగం చేసి, అధిష్టానం ఆదేశాల మేరకు కడప పార్లమెంటు స్థానంలో పోటీ చేసి ఓడిపోయిన జమ్మలమడుగు సి.భూపేష్ సుబ్బరామిరెడ్డి తోపాటు జంబారపు రమణారెడ్డి, ప్రొద్దుటూరు నుంచి సీఎం సురేష్, ముక్తియార్, ఈవి.సుధాకర్ రెడ్డి, ఎం.లింగారెడ్డి, ప్రవీణ్‌కుమార్ రెడ్డి, బచ్చల పుల్లయ్య, బద్వేల్ నుంచి రితేష్‌రెడ్డి, కడప నుంచి ఎస్.గోవర్ధన్ రెడ్డి, బి.హరిప్రసాద్, అమీర్‌బాబు, దుర్గాప్రసాద్, ఆలంఖాన్‌పల్లి లక్ష్మిరెడ్డి, పులివెందుల నుంచి పేర్ల పార్థసారథి రెడ్డి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి వంటి నేతలు రాష్ట్రస్థాయి పదవులపై ఆశలు పెంచుకున్నారు. ఇప్పటివరకు 135 కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించినట్లయింది. ఇందులో కడప జిల్లా నేతల పేర్లు భూతద్దం పెట్టి వెతికినా కనిపించవు. ఏ ఒక్కరికి కూడా అవకాశం లభించలేదు. దీంతో జిల్లా నేతలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. కీలక నేతలు రాష్ట్రస్థాయి పదవులపై మెల్లిగా ఆశలు వదులుకుంటున్నారు.

### 11 కార్పొరేషన్లకు డైరెక్టర్ల నియామకం..

కాగా రాష్ట్ర ప్రభుత్వం బుధవారం రాత్రి 11 కార్పొరేషన్లకు సంబంధించి డైరెక్టర్లను ఎంపిక చేసింది. ఇందులోనూ పెద్దగా ఒరిగిందేమీ లేదు. ఏపీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా పులివెందులకు చెందిన అన్నారెడ్డి ప్రసాద్‌రెడ్డి(టీడీపీ), ఏపీ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా మైదుకూరుకు చెందిన పండిత మల్హోత్రా (జనసేన), ఏపీ గ్రంథాలయ పరిషత్ డైరెక్టర్‌గా మైదుకూరు నియోజక వర్గానికి చెందిన లక్ష్మిరెడ్డి తిప్పిరెడ్డి (టీడీపీ), ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా పులివెందులకు చెందిన బోరెడ్డి జగన్నాథరెడ్డి (టీడీపీ), ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా బాలిశెట్టి హరిప్రసాద్ (టీడీపీ)ని ప్రభుత్వం నియమించింది.

### తెలుగు తమ్ముళ్ళలో అసంతృప్తి..

ఈ నియామకంపై తెలుగు తమ్ముళ్ళలో అసంతృప్తి కనిపిస్తోంది. కడప జిల్లాకు సరైన ప్రాధాన్యత లభించలేదని వారు ఆరోపిస్తున్నారు. 11 కార్పొరేషన్లకు డైరెక్టర్లను ప్రకటిస్తే అందులో ఐదు పదవులు మాత్రమే జిల్లాకు దక్కాయని అవి కూడా ప్రాధాన్యత లేని పోస్టులు కట్టబెట్టారని విమర్శిస్తున్నారు. ఇందులో ప్రధానంగా కడపకు చెందిన బి.హరిప్రసాద్ రాష్ట్రస్థాయి చైర్మన్ పదవిని ఆశించినట్లు తెలుస్తోంది. ఆమేరకు పలు పర్యాయాలు అధినేత చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌ను భేటీ అయి వినతిపత్రాలు సమర్పించారు. దానికి తోడు కడప జిల్లాలో బలిజ సామాజిక వర్గ నేతగా ప్రత్యేక గుర్తింపు పొందారు. బలిజలు అధికంగా ఉన్న రాజంపేట అసెంబ్లీ నియోజక వర్గ టీడీపీ ఇంఛార్జి పదవిని కోరారు. ఈ క్రమంలో తనకు కార్పొరేషన్ చైర్మన్ పదవి పక్కా అని భావించారు. అయితే బుధవారం ప్రకటించిన డైరెక్టర్లలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పదవిని అధిష్టానం కేటాయించడంతో హరిప్రసాద్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆ పదవి తనకు అక్కర లేదని తిరస్కరించారు. ఆ మేరకు టీడీపీ జిల్లా అధ్యక్షులు ఆర్.శ్రీనివాసరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ఆర్.మాధవీరెడ్డికి మెసేజ్ చేశారు. తమ సామాజిక వర్గాన్ని అవమానిస్తున్నారని, దీన్ని జీర్ణించుకోలేకపోతున్నామని అందులో పేర్కొన్నారు. పదవులు ఇచ్చినా ఇవ్వకపోయినా పార్టీకి అంకితభావంతో పని చేస్తామని చెబుతున్నారు. మరోవైపు బలిజ సామాజిక వర్గ నేతలు కూడా ఈ నియామకంపై పెదవి విరుస్తున్నారు. హరిప్రసాద్‌కు కేటాయించిన పదవిపై వారు బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేశారు.

### ఆ పదవి స్వీకరించలేను..

గౌరవ కడప జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు, పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస రెడ్డికి, కడప ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ మాధవి రెడ్డికి నాకు అనగా బాలిశెట్టి హరి ప్రసాద్‌కు నా సీనియరిటి ని, కష్టాన్ని గుర్తించి వేర్ హౌస్ డైరెక్టర్‌గా పదవి ఇప్పించినందుకు ధన్యవాదములు. మీకు, తెలుగుదేశం పార్టీకి కృతజ్ఞతలు. అంత పెద్ద పదవిని స్వీకరించే స్థాయి నాకు లేదు కాబట్టి ఆపదవిని స్వీకరించే ఆలోచన లేదు. కనుక ఆపదవిని ఇతరులకు ఇప్పించవలసిందిగా మనస్ఫూర్తిగా మిమ్మల్ని కోరుచున్నాను. ఒక బలమైన సామాజిక వర్గాన్ని ఇంతలా కించ పరచడం మా సామాజికవర్గం జీర్ణించుకోలేకపోతుంది కాబట్టి పార్టీ పదవులు ఇచ్చిన ఇవ్వకపోయినా అంకితభావంతో పార్టీకి పని చేస్తాము. ఈ పదవిని నేను స్వీకరించడం లేదు. దీన్ని మీరు నా రాజీనామాగా పరిగణించండి. ధన్యవాదములు.. అంటూ సోషల్ మీడియా ద్వారా మెసేజ్ చేశారు.

# పటిష్టంగా ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పరీక్షలు

### ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో 7న ఆఫ్ లైన్ స్క్రీనింగ్ పరీక్షల నిర్వహణ

### జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి



**కడప ప్రతినిధి – మేజర్ న్యూస్**

ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఉద్యోగాల కోసం ఆదివారం జిల్లాలో నిర్వహిస్తున్న ఆఫ్లైన్ స్క్రీనింగ్‌పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు..అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(ఏపీపీఎస్సీ) ఆధ్వర్యంలో ఏపీ ఫారెస్ట్ సభార్డినేట్ సర్వీసెస్ కు సంబంధించి ఈ నెల 7 వ తేదిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్,అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ ఉద్యోగాలు భర్తీ కోసం.. ఆఫ్లైన్ స్క్రీనింగ్ పరీక్ష ఉదయం 10.00 గంటల నుంచి 12.30 గంటల వరకు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఉద్యోగాల ఆఫ్లైన్ స్క్రీనింగ్ పరీక్ష 3.00 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహించనున్న పరీక్షలను పటిష్టంగా, పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.పరీక్ష కేంద్రాలలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కార్యకలాపాలకు తావు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేశామని అన్నారు. అధికారులు పోలీసు యంత్రాంగం సమన్వయంతో పనిచేసి పరీక్షలను సజావుగా, ఎలాంటి అక్రమాలకు తావివ్వకుండా జరిగేలా చూడాలని సూచించారు. పోలీసు శాఖ ప్రతి సెంటర్లో బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

**కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు..**

ఏపీపీఎస్సీ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పరీక్షల సందర్భంగా పరీక్షలకు హాజరగు అభ్యర్థుల సహాయార్థం కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులకు ఎటువంటి సమాచారం కావాలన్నా ఈ 08562246344 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం తెలుసుకోవచ్చునని తెలిపారు. ఇందుకు సంబంధించి కంట్రోల్ రూమ్ నందు ఆరు మంది ఉద్యోగులను నియమించామని తెలిపారు. ఈ నెల 5,6 తేదీలలో ఉదయం 10.00 గంటల నుంచి 6.00 గంటల మధ్య, 7వ తేదీ ఉదయం 7.00 గంటల నుండి 11.00 గంటల మధ్య పరీక్షల సమాచారం కోసం అభ్యర్థులు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చునని తెలిపారు.

## కుష్టు వ్యాధి, క్షయ వ్యాధి గురించి అవగాహన



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని సాయికుటీర్ రోడ్డు లోని గౌతమ్ హైస్కూల్ నందు విద్యార్థులకు కుష్టు వ్యాధి, క్షయ వ్యాధి గురించి గురువారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ శివ శంకరయ్య మాట్లాడుతూ చర్మం పై స్పర్శ లేని మచ్చలు ఉంటే వెంటనే మీ సమీప ఆరోగ్య కేంద్రానికి వెళ్లి చూపించాలన్నారు. టి బి సూపర్ వైజర్ బండి రాజారత్నం మాట్లాడుతూ క్షయవ్యాధి లక్షణాలు, వాటినివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను మరియు ప్రభుత్వం ద్వారా చేయు పరీక్షలు, ఉచితంగా మందులు ఇస్తారని తెలిపారు. కావున విద్యార్థులు వ్యాధుల పట్ల అవగాహన పొంది తమ ఇంటిలో ఇంటి పరిశరాల లోని వారిని అవగాహన కల్పించి వ్యాదులు బారిన పడకుండా కాపాడు కోవచ్చు అన్నారు. ఈకార్యక్రమంలో సి ఓ ఎం వి సుబ్బారెడ్డి, వార్డు హెల్త్ సెక్రటరీ ఉదయలక్ష్మి, ఆశాలు ఉమ, నూర్జాహన్, టీచర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లింగాల సొసైటీలో - రైతులకు ఆ నిర్ణయాలు అందిస్తాం

### సొసైటీ అధ్యక్షులు నవీన్ కుమార్ రెడ్డి



**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని లింగాల సొసైటీ అధ్యక్షులు నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో రైతులకు అందుబాటులో ఎరువులు, ఆన్లైన్ సేవలు ప్రారంభం, అవుతాయని అలాగే రైతులకు దీర్ఘకాళిక రుణాలు, పంట రుణాలు, మరియు పాడి రైతులకు పశువుల కొనుగోలుకు రుణాలు అందివడం జరుగుతుందని సొసైటీ అధ్యక్షుడు నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ బ్యాంకు సిఈఓ, వినోద్ కుమార్, బీజేపీ నాయకులు మహేశ్వర రెడ్డి, టీడీపీ నాయకులు ప్రకాష్ రెడ్డి ఉన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఆదిశేషారెడ్డి



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల మండలం ఎంపీపీ ఎస్.రంగ సముద్రంలో ఎస్‌జిటి ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న ఆదిశేషారెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎన్నిక కావడం జరిగింది. సెప్టెంబర్ 5వ తేదీ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రమైన కడపలో జిల్లా అధికారుల నుండి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## వెంకటాద్రి నగరలో మెడికల్ క్యాంపు

### క్యాంపును పరిశీలించిన ఎంపీడీవో మల్లేశ్వరి



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ మండలంలోని వెంకటాద్రి నగర్, రామాంజనేయ నగర్‌లో గురువారం మెడికల్ క్యాంపును నిర్వహించారు. మెడికల్ క్యాంపు సందర్భంగా ఆమె గ్రామంలో పర్యటించి ప్రజల ఆరోగ్యాల వివరాలు తెలుసుకొని ఆరా తీశారు బద్వేలు ఎంపీడీవో మల్లీశ్వరి మీ గ్రామంలోని ప్రజలు జ్వరాలు వచ్చి ఇబ్బందులకు గురి అయ్యారా అని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రామంలో హెల్త్ అధికారులు లార్వా సర్వే, మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్న మెడికల్ సిబ్బందిని వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మెడికల్ సిబ్బంది మెడికల్ క్యాంపుతో పాటు రక్త పరీక్షలు, ఇంటింటి లార్వా సర్వే, పాఠశాల అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించి విద్యార్థులకు పెట్టే భోజనాలు, పౌష్టిక ఆహారలను పరిశీలించడం జరిగింది. ప్రతి ఒక్కరూ నీరు కాచి వడగట్టి త్రాగడం, నీరు నిల్వ చేసేతొట్లును శుభ్రం చేసుకోవడం వల్ల మీ కుటుంబంలో ఎవరు అనారోగ్య పాలు కాకుండా ఉంటారని వారు తెలిపారు, అదేవిధంగా ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే పాటించాలన్నారు. దోమల నివారణ కోసం తొట్ల శుభ్రత ,దోమతెరలు వాడాలని చెప్పడం జరిగింది. పాఠశాలలో విద్యార్థులు భోజన సమయంలో చేతులను శుభ్రపరుచుకోవాలని హెల్త్ సిబ్బంది వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఏ వీరి జనార్దన్ రావు, సిహెచ్ఓ వీణ, ఏఎన్ఎంలు దీపిక, సునీత, ఆశాలు పాల్గొన్నారు.

## దౌలతాపురంలో ఉచిత వైద్య శిబిరం



**చెన్నూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని దౌళతాపురం గ్రామంలో వాతావరణ మార్పుల ద్వారా జ్వరాలు,అంటువ్యాధులు వ్యాపించే అవకాశం ఉండడంతో చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ రాజశేఖర్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే ఇంటిఇంటికి వెళ్లి జ్వరాల సర్వే, లార్వె సర్వే నిర్వహించి రాపిడ్ పరీక్షలు చేసి జ్వరాలతో ఉన్న వారికీ పరీక్షలు చేయడంతో ఎటువంటి పాజిటివ్ కేసులు రాలేదని తెలిపారు. అంతేకాకుండా సబ్ యూనిట్ అధికారి మురళీధర్ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రజలతో సమావేశం నిర్వహించి దోమల ద్వారా వ్యాప్తి చెంది వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజశేఖర్,సబ్ యూనిట్ అధికారి మురళీధర్, ఎం పి హెచ్ ఎస్ సుబ్బరామయ్య, ఎం.ఎల్.హెచ్.పీలు అహ్మద్ భాషా, దివిజ, ఏఎన్ఎం రోజా, ఆశా కార్యకర్తలు,గీతాంజలి నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా నరిశెట్టి సుప్రజ

(మొదటి పేజీ తరువాయి)

మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా ప్రకటించినందుకు కూటమి ప్రభుత్వానికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా భారతీయ జనతా పార్టీలో క్రియాశీలకంగా పనిచేసిన తన భర్త నాగేంద్ర సేవలను గుర్తించి కూటమి ప్రభుత్వంలో భాగంగా బిజెపి పార్టీ తరుపున నన్ను మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా ఎన్నిక చేయడం వల్ల ఆమె ఆనందం వ్యక్తం చేశారు. మార్కెట్ యార్డ్ చైర్మన్గా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. ఈ సందర్భంగా బిజెపి పోరుమామిళ్ల బిజెపి మండల అధ్యక్షుడు నాగేంద్ర మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆదేశాను ప్రకారం నియోజకవర్గంలోని పోరుమామిళ్ల మండలంలో బిజెపిపార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళ్లినందుకు బిజెపి పార్టీ కార్యక్రమాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లడంలో అహర్నిశలు కష్టపడి పార్టీ బలోపేతానికి కృషి చేసినందుకు అధిష్టానం బద్వేల్ నియోజకవర్గంలోని పోరుమామిళ్ల పట్టణానికి చెందిన సామాన్య కుటుంబానికి చెందిన తన సతీమణికి మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని నియమించినందుకు పార్టీ పెద్దలు ప్రధాని నరేంద్ర మోడీ హెూం మంత్రి అమిత్ షా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవన్ జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి కడప బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బొమ్మనా సుబ్బరాయుడు యువజన నాయకుడు బొమ్మన విజయ్ కుమార్ జిల్లా అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి వారి సహాయ సహకారాలతో తన సతీమణి నరిశెట్టి సుప్రజ బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా నియమించడం పట్ల ఆయన ధన్యవాదాలు తెలిపారు. పార్టీ ఆదేశానుసార ప్రకారం బిజెపి పార్టీ మరింత బలోపేతానికి సాయి శక్తుల కృషిచేస్తానని ఆయన తెలిపారు.

## ఏపీ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్‌ను సన్మానించిన పాశం లక్ష్మీ నరసయ్య



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ మైదుకూరు నియోజక ఇంచార్జీ మల్షోత్రా ను రాష్ట్ర ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ గా పదవి చేపట్టిన సందర్భం గా మైదుకూరు నియోజకవర్గ జనసేనపార్టీ నాయకులు పాశం లక్ష్మీ నరసయ్య మరియు జనసేన నాయకులు గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ. మల్షోత్రా జనసేన పార్టీకి చేసిన సేవకు ఫలితం గా పార్టీ గుర్తించి రాష్ట్రస్థాయి డైరెక్టర్ పదవి ఇచ్చి గౌరవించినందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, ఇతర మంత్రులకు, జనసేన పార్టీ సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మల్షోత్రా మరిన్ని గొప్ప పదవులు పొంది మైదుకూరు వాసిగా రాష్ట్రం లో గొప్పపేరు సంపాదించాలని మేము కోరుకుంటున్నాము అని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కృష్ణయ్య, రామ చంద్రుడు, ప్రవీణ్, రమణ, రాము, సంజీరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు హాస్పటల్ దీటుగా ప్రభుత్వ వైద్యశాలలో ప్రజలకు వైద్యం అందించాలి



**కలసపాడు మేజర్‌న్యూస్:** కలసపాడు మండలం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో చీఫ్ గంగన్న. సెక్రటరీ ఫణిరావు ఆదేశాల మేరకు ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ పి వి ఐ రాజు ఆర్గనైజేషన్ సెక్రెటరీ హాస్పిటల్ సందర్శించడం జరిగినది హాస్పిటల్లో డాక్టర్ శైలజ . డాక్టర్ సాయి తేజ సిహెచ్ఓ వెంకట సుబ్బమ్మ .ఎం పి హెచ్ ఎ రామతీర్థం అందరినీ కలవడం జరిగినది. వాతావరణము మార్పులు కారణంగా విపరీతమైన వర్షాలు వల్ల ఎక్కడ నీరు అక్కడ నిల్వ ఉండటం వలన విష జ్వరాలు సోకి చాలామంది ప్రైవేట్ హాస్పిటల్ పాలవుతున్నారు .ప్రైవేట్ హాస్పిటల్లో ఇదే అదునుగా చూసుకొని ప్రజల నుండి తీవ్రంగా దోచుకుంటున్నారు. కాబట్టి ప్రభుత్వ హాస్పిటల్ నందు అన్ని సౌకర్యాలు మందులు ఉంచి. ప్రభుత్వ ఆసుపత్రుల గురించి అవగాహన కూడా ప్రజలకు తెలియజేయాలని కోరడమైనది. ప్రజలకు 24 గంటలు చికిత్స చేయడానికి డాక్టర్స్ కూడా అందుబాటులో ఉండాలని గ్రామ గ్రామానకు 104 అంబులెన్స్ లో వెళ్లి తగిన సూచనలు వ్యాధిగ్రస్తులకు తగిన మెడిసిన్ ఇచ్చి అంటురోగాలు అంటకుండా తగిన జాగ్రత్తలు ప్రజలకు చెప్పవలసిందిగా ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ పి వి ఐ రాజు వారి టీం సభ్యులు ఐ ప్రభుదాస్ పి ప్రసాద్ ఎస్ సుధాకర్ డాక్టర్స్ కు తెలియజేయడమైనది

## ఏపీజెఏసి చైర్మెన్ విద్యాసాగర్‌కు సన్మానం



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** ఏపీ ఎన్జి జి వో రాష్ట్ర అధ్యక్షులు, ఏపీ జేఏసీ ఛైర్మెన్ ఆలపర్తి విద్యా సాగర్ అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య వైస్ ఛైర్మెన్‌గా ఢిల్లీ నందు ఎన్నికయినా సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఆలాగే ఏ.ఐ. ఎస్.జి.ఈ.ఎఫ్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్‌గా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డీవీ రమణ ఎన్నిక కావడంతో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి జగదీష్‌తో కలిసి గురువారం విజయవాడ లో మర్యాదపూర్వకంగా జిల్లా ఎన్జీవో నాయకులు కలిశారు. కడప జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్, జిల్లా కార్యదర్శి డి. రవికుమార్,జిల్లా నాయకులు నిత్యపూజయ్య,సీటీ ఉపాధ్యక్షులు పద్మనాభం, ముద్దనూరు కార్యదర్శి జాసన్‌లు కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో వారు మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

# సాహసమే ఊపిరిగా జీవించిన మహోన్నత వ్యక్తి ఉమేష్‌చంద్ర



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీరాములపేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో గురువారం చదలవాడ ఉమేష్ చంద్ర వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మొదట ఉమేష్ చంద్ర చిత్రపటానికి డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ ఉమేష్ చంద్ర గుంటూరు జిల్లాలో జన్మించారని, హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఎం.ఏలో బంగారు పతకం సాధించారని తెలిపారు. 1991లో ఐపీఎస్‌కు ఎన్నికై తొలుత వరంగల్‌లో నియమించబడి "జన జాగృతి" సంస్థని ఏర్పాటు చేసి ఫ్రెండ్లీ పోలీస్‌గా పేరు తెచ్చుకున్నారని గుర్తు చేశారు. అక్కడ నుంచి ప్రత్యేక అధికారిగా పులివెందుల, తర్వాత కడప ఎస్పీగా పనిచేసి పడగలు విప్పిన ఫ్యాక్షన్‌ను నేల కురిపించారన్నారు. ఆపదలో ఉన్న పోలీసులకు, ప్రజలకు ఎంతో మందికి సాయం చేసి తన వ్యక్తిత్వాన్ని చాటుకున్నారు.కడప నుంచి ఉమేష్ చంద్ర బదిలీ అయినప్పుడు బదిలీని ఆపాలంటూ ప్రజలు రోడ్డెక్కి ధర్నా చేయడం ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనమని తెలిపారు. నేటి విద్యార్థులు,యువత ఉమేష్ చంద్రని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఒంటేరు భాస్కర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, షేక్షావలి, రామచంద్రారెడ్డి, కన్నా, రామమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగుల సంఘం భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలి



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** మైదుకూరు తాలూకా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు డి. వెంకటేశ్వర్లు మరియు కార్యదర్శి ఆర్. నంసింహ ప్రతాప్ ఆధ్వర్యంలో సంఘం ప్రతినిధులు గురువారం మైదుకూరు ఎమ్మార్వోను కలిసి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి, కార్యకలాపాల నిర్వహణకు ఒక సొంత కార్యాలయం అవశ్యకతను వారు వివరించారు.అనంతరం ఎమ్మార్వో అందుకున్న వినతిపత్రానికి సానుకూలంగా స్పందించి పరిశీలిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ కె.వీరాంజనేయులు, ట్రెజరర్ బి.హర్షవర్ధన్ రాజు, ఉపాధ్యక్షుడు విజ్జి వినీత్, సి.రాజవలి, డాక్టర్. వెంకటేశ్వర్లు, ఎం. వీర మోహన్ పాల్గొన్నారు.

# విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించి ఆలస్య రుసుమును ఆదా చేసుకోండి

### సబ్– డివిజనల్ అధికారి శ్రీకాంత్

**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** మైదుకూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని మైదుకూరు , ఖాజీపేట , దువ్వూరు , వనిపెంట, చాపాడు సెక్షన్ లలోని విద్యుత్ వినియోగదారులకు మరియు రైతులకు సంబంధించిన ఇళ్లు , షాపులు , పరిశ్రమలు %ు% వ్యవసాయ బోర్లకు సంబంధించిన విద్యుత్ బిల్లులు చెల్లించుటకు గడువు తేదీ సెప్టెంబర్ 1తో ముగిసిందని. గత నెలలో విద్యుత్ బిల్లులు తీసుకున్న వారు ఏ మాత్రం ఆలస్యం చేయకుండా త్వరితగతిన విద్యుత్ బిల్లులు చెల్లించాలని. ఇంకా ఆలస్యం చేస్తే అధిక మొత్తంలో అపరాధరుసుము , విద్యుత్ తొలగింపు ఛార్జీలు మీ సర్వీసు మీద కలపటం జరుగుతుందని. విద్యుత్ బిల్లు ఇచ్చిన 15రోజుల లోపు చెల్లిస్తే ఎటువంటి అదనపు ఛార్జీలు ఉండవు కనుక ప్రజలు %ు% రైతు సోదరులు గమనించి ఈ రెండు రోజులలో బకాయి ఉన్న మొతాన్ని చెల్లించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల సౌకర్యం కోసం ప్రతి సెలవు రోజు కూడా విద్యుత్ కౌంటర్లు యధావిధిగా పనిచేస్తాయని సబ్ డివిజనల్ అధికారి శ్రీకాంత్ తెలియజేశారు.

# డిజిటల్ లావాదేవీల పై రైతులకు అవగాహన సదస్సు

**చాపాడు, మేజర్‌న్యూస్ :** డిజిటల్ లావాదేవీలు మరియుసైబర్ నెరగాళ్లపట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని హెడ్స్ కోఆర్డినేటర్ కె. ఉదయ్ కుమార్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని బద్రిపల్లె గ్రామం నందు హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ వారి సౌజన్యంతో డిజిటల్ లావాదేవీలు. సైబర్ క్రైమ్స్ పై గ్రామ ప్రజలకు పొదుపు సంఘాల మహిళలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్య జీవితములో ప్రతి ఒక్కరు డిజిటల్ లావాదేవీలు డిజిటల్ పేమెంట్స్ ద్వారా సమయాన్ని ఖర్చులను ఆదా చేసుకోవచ్చని సైబర్ నేరగాళ్లు వ్యక్తులు చేసే ఫోన్ కాల్స్ కు ఎటువంటి సమాచారం తెలియజేయకూడదని.అలాగే డిజిటల్ లావాదేవీలు ఎంతో అవసరం తమ కుటుంబ సభ్యులకు తమ పిల్లలకు డిజిటల్ పేమెంట్ ద్వారా త్వరితగతిన డబ్బులు పంపించుకోవడం బ్యాలెన్స్ తెలుసుకోవడం బ్యాంకుకు రాకుండా సమయాన్ని వృధా చేసుకోకుండా డిజిటల్ లావాదేవీల ద్వారా ప్రతి ఒక్కరూ కూడా ఆర్థిక లావాదేవీలు కొనసాగించడమే ఆర్థిక అక్షరాస్యతకు మూలమని అలాగే డిజిటల్ లావాదేవీలు పట్ల అప్రమత్తంగా ఉంటు సైబర్ ఆర్థిక నేరాల పైన అవగాహన పెంపొందించుకుంటూ మనతోటి వారికి తెలియజేస్తూ అప్రమత్తంగా ఉంటు బ్యాంకు సేవలను పొందుతూ బ్యాంకు యొక్క సామాజిక పథకాలను ఇన్సూరెన్స్ పథకాలను ప్రతి ఒకరు తీసుకోవాలని బ్యాంకు సేవలను సద్వినియోగము చేసుకొవాలన్నారు. పంచాయతీ కార్యదర్శి చంద్ర శేఖర రావు మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా ఆర్థిక లావాదేవీలు కొనసాగిస్తూ పొదుపు మహిళలు సైబర్ క్రైమ్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని మొబైల్ గేములు స్క్రీన్షాట్లు సోషల్ మీడియాలో విషింగ్ కాల్స్ ఫిషింగ్ కాల్స్ లోన్ యాప్స్ పట్ల




అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తగా ఉండాలని పొదుపు గ్రూపు సభ్యులు బ్యాంకుల ద్వారా పొదుపు డబ్బులు దాచుకుని దానిపట్ల ఏటీఎం కార్డులు మొబైల్ బ్యాంకింగ్ పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. హెడ్స్ సంస్థ అధ్యక్షుడు కృష్ణ యాదవ్ మాట్లాడుతూ, సైబర్ క్రైమ్స్ కు గురైన వారు 1930 టొల్ ఫ్రీ ఫోన్ కాల్స్ ద్వారాఫిర్యాదుచెయాలన్నారు, ఈ సందర్భంగా సైబర్ క్రైమ్స్ పై అవగాహన కల్పించే పోస్టర్స్ పాంప్లెట్స్ ను విడుదల చేశారు ,రాట సంస్థ కళాకారుల బృందం సైబర్ క్రైమ్స్ పై తమ పాటల ద్వారా అవగాహన కల్పించడం అయినది ఈ కార్యక్రమంలో పొదుపు సంఘాల మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులను లైంగిక వేధింపులకు గురి చేస్తున్న ఉపాధ్యాయుడు పై చర్యలు తీసుకోవాలి

### డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని

**బద్వేల్, మేజర్‌న్యూస్ :** చిన్న కేశం పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా పనిచేస్తూ తొట్టిగారిపల్లె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు డిప్యూటేషన్ పై వచ్చి విద్యార్థులను లైంగిక వేధింపులకు గురిచేసిన జి అరుణ్ కుమార్ అనే ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బద్వేల్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా పనిచేస్తూ 03-09-2025 వ తేదీ తొట్టిగారి పల్లె ఎంపీపీ పాఠశాలకు డిప్యూషన్ పై వెళ్లిన ఉపాధ్యాయుడు అరుణ్ కుమార్ నాలుగో తరగతి ఐదవ తరగతి రెండో తరగతి చదువుతున్న విద్యార్థులపై అసభ్యకరంగా ప్రవర్తించాడు అని తల్లిదండ్రులకు విద్యార్థులు తెలపగా గురువారం ఉపాధ్యాయుడు పాఠశాలకు రాగా విద్యార్థులు తల్లిదండ్రులు గొడవ చేయడంతో పాఠశాల నుండి జారుకుని చెన్నకేశం పల్లె జిల్లా పరిషత్ పాఠశాలలో తలదాచుకోవడం జరిగింది తల్లిదండ్రులు ఆరోపించారు. విద్యార్థులపై జరిగిన తప్పిదాన్ని దాచిపెట్టడానికి చెన్నకేశవపల్లి ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ పెంచలయ్య ప్రయత్నించడం పట్ల సభ్య సమాజం తలదించుకునేలా వ్యవహరిస్తూ అన్నారని ఆయన విమర్శించారు. చిన్న



పిల్లలను అని చూడకుండా హేయంగా ప్రవర్తించినటువంటి అరుణ్ కుమార్ ను సస్పెండ్ చేయాలని దానితోపాటు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేయాలని కోరుచున్నాము లేని పక్షంలో అన్ని విద్యార్థి యువజన సంఘాలను కలుపుకొని జిల్లా వ్యాప్తంగా ఆందోళన పోరాటాలు చేపడుతామని వారు హెచ్చరించారు సమావేశంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్ ఎస్ కే ఆదిల్ తదితరులు పాల్గొన్నారు.

# యాదాల పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

### ఉపాధ్యాయుల వేషధారణలో విద్యార్థులు
### ఉపాధ్యాయులకు కరస్పాండెంట్ అంజి ఘన సన్మానం..



**వల్లూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని శ్రీ యాదాల శేషగిరి మెమోరియల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో గురువారం ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఉత్సాహభరితంగా జరిగాయి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని, పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, నిర్వాహకులు సంయుక్తంగా ఈ వేడుకలను నిర్వహించారు, ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో పాల్గొని ఉపన్యాసాలు, నృత్యాలు, పాటలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలతో సందడిగా అలరించారు, విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ కరస్పాండెంట్ ఆంజనేయులు (అంజి) మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజ శిల్పులు విద్యారంగ అభివృద్ధిలో వారి పాత్ర అమూల్యం అన్నారు, డా రాధాకృష్ణ గారి జీవితం ప్రతి ఉపాధ్యాయుడికి స్పూర్తిదాయకం అన్నారు, విద్యార్థులు తమ ఇష్టమైన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా సన్మానించగా, స్కూల్ నిర్వాహకులు కూడా ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా ఉపాధ్యాయులంతా తమ అనుభవాలను పంచుకుంటూ విద్యారంగంలో మరింత నిబద్ధతతో పని చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు..

# నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు

### ఏపీకె ఫైల్స్ తో జాగ్రత్త
### అందరి సహకారంతోనే వినాయక నిమజ్జనం ప్రశాంతం
### సిఐ విశ్వనాథరెడ్డి



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ విశ్వనాథరెడ్డి హెచ్చరించారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో విలేక రుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి నిమజ్జనం ఎటువంటి సంఘటనలు జరగకుండా చాలా ప్రశాంతంగా జరిగాయని ఇందుకు సంబంధించి తమ సిబ్బందితోపాటు పాత్రికేయులు కృషి చేశారన్నారు. ప్రధానంగా సైబర్ నేరగాళ్లు మోసపూరిత ఏపీకే ఫైలను పంపిస్తూ మీ మొబైల్ ను హ్యాక్ చేసి మీ వ్యక్తిగత సమాచారం, బ్యాంకింగ్ వివరాలు దొంగలించి డబ్బును కాజేస్తున్నారనీ తెలియని వ్యక్తులు పంపిన ఏపీకే ఫైళ్లతో జాగ్రత్త వహించాలని అన్నారు. మహిళలు బస్సుల్లో ప్రయాణం చేసేటప్పుడు తమ విలువైన వస్తువుల పైన ప్రత్యేక దృష్టి ఉంచాలన్నారు ఆదమరిస్తే వస్తువులు దొంగలించబడతాయని జాగ్రత్త వహించాలని తెలిపారు. మైనర్లు వాహనాలు నడపడం, వారిని ప్రోత్సహించే వారిపై చట్టపకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ లేకుండా వాహనం నడిపే వారిపై అపరాధ రుసుము విధించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగ మురళి సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు భూమిపూజ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలోని 33 వార్డులో సిసిరోడ్లు, కాల్వలు, పైప్లైన్ పనులకు గురువారం తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి భూమి పూజ నిర్వహించారు. 15 వ ఆర్థిక సంఘం నిధులు 25 లక్షల వ్యయంతో ఈ పనులకు భూమి స్థానిక నాయకులు 33 వ వార్డు కౌన్సిలర్ గాజుల శివ జ్యోతి, టిఎన్టీయుసి జిల్లా అధ్యక్షులు చింత కుంట కుతుబుద్దీన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బద్వేలు శ్రీనివాసుల రెడ్డి, మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ కొండ య్య, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, కౌన్సిలర్లు వంగనూరు మురళీధర్ రెడ్డి, కమాల్ బాషా, మాజీ కౌన్సిలర్లు వద్ది బాలుడు, తలారి పుల్లయ్య, గంజికుంట అంజి, నాయ కులు పోసా భాస్కర్, మోత్కూరు బాల, మీగడ చంద్ర, ఉప్పు మల్లిఖార్జున, నూరి, శేఖర్, నాగార్జున, ధనిరెడ్డి శ్రీధర్ రెడ్డి, వద్ది ఓబులేసు, కోనేటి ప్రసాద్ రెడ్డి, అచ్చుగట్ల హుస్సేన్ సాహెబ్, అన్వర్ భాష, పాలగిరి బాబా, మోత్కూరి లక్ష్మీనారాయణ, రెహమాన్, పాలగిరి అలీ, బెల్లాల వాసు, హరి మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# రైతుల నుంచి క్వింటాకు రూ.1,200 చొప్పున ఉల్లి పంట కొనుగోలు

**మైదుకూరు,కమలాపురం మార్కెట్ యార్డుల యందు ఉల్లి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు.**

**కడప జిల్లా ఉద్యాన అధికారి రవిచంద్ర బాబు,పులివెందుల ఉద్యాన అధికారి రాఘవేంద్రారెడ్డి**

**వేముల మండలంలో ఉల్లి పంటలను పరిశీలించిన ఉద్యాన అధికారులు**



**వేముల మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ఉల్లి పంటకు ఒక క్వింటాకు రూ.1200 మద్దతు ధరను ప్రకటించారనీ,వై.యస్.ఆర్ కడప జిల్లాలో మైదుకూరు మరియు కమలాపురం మార్కెట్ యార్డుల యందు ఉల్లి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని,ప్రతి ఒక్క రైతు సోదరులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పండించిన ఉల్లి పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన మార్కెట్ యార్డ్ కేంద్రాలలో విక్రయించుకోవాలని కడప జిల్లా ఉద్యాన అధికారి రవిచంద్ర బాబు,పులివెందుల ఉద్యాన అధికారి రాఘవేంద్రారెడ్డిలు పేర్కొన్నారు. వేముల మండలం లోని స్థానిక చింతల జూటూరు గ్రామంలో గురువారం ఉదయం పులివెందుల ఉద్యాన అధికారి రాఘవేంద్రారెడ్డితో కలిసి ఆయన ఉల్లి పంటలను పరిశీలించారు.అనంతరం ఉద్యాన అధికారులు మాట్లాడుతూ పులివెందుల నియోజక వర్గం నందు ప్రస్తుతం సాగు చేసిన ఉల్లి పంటలో 20 శాతం మాత్రమే పంట కోత దశలు వచ్చాయిని మిగిలిన 80 శాతం సెప్టెంబర్ నెలాఖరిలో కానీ అక్టోబర్ మొదటి వారంలో పంట కోత దశకు వస్తుందని తెలిపారు.అలాగే ఉల్లి పంట రైతులు తీసు కోవలసిన జాగ్రత్త పద్ధతులను గురించి వివరిస్తూ..పంట కోతకు 15 రోజుల ముందే నీటి తడులు ఇవ్వడం ఆపాలని,2.5 సెం.మీ (అంగుళం) ఏడుంతో ఆకుల నుండి గడ్డను కోయడం ద్వారా గడ్డ కుళ్లిపోయే అవకాశం తక్కువగా ఉంటుందని,ఉల్లి గడ్డలు కోయడానికి ముందు 10 నుంచి 15 రోజులు ముందే కార్బండిజం ఒక గ్రామం ప్రెప్టో సైక్లిన్ ఒక గ్రామును 10 లీటర్ల నీటిలో కలు పుకొని పిచికారి చేయాలని సూచించారు.ఉల్లి పంటలో తామర పురుగులను నివారించుటకు పిఫ్రోసిల్ రెండు ఎమ్.ఎల్/లీటర్ నీటిలో కలుపుకొని పిచికారి చేయాలని,ఊదా రంగు మచ్చ తెగులు నివారణకు కార్బండిజం ఒక గ్రామ్/లీటర్ నీటిలో లేదా క్లోర్మోథిలోనిల్ అనే మందును ఒక గ్రామ్/లీటర్ నీటిలో కలుపుకొని పిచికారి చేసుకోవాలన్నారు.ఉద్యాన శాఖ 50 శాతం రాయి తీతో ఉల్లి నిల్వచేయు గోదాములను 24 అడుగుల పొడవు,5 అడుగుల వెడ ల్పు, 12 అడుగుల ఎత్తుతో నిర్మించుకోనట్లయితే రూ.87,500/- ఉద్యాన శాఖ ద్వారా రాయితీ అందుతుందని రైతులకు తెలియజేశారు.ఈ విషయాలను రైతు సోదరులు గమనించి తప్పక సభ్యునిగా చేసుకోవాలని ఉద్యాన అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు ఉల్లి రైతులు పాల్గొన్నారు.

# డిడిఏ అదనపు బాధ్యతలు స్వీకరించిన ఎం. నాగరాజు

**భూసార పరీక్ష కేంద్రం కడపలో కొత్త ఉప వ్యవసాయ సంచాలకుడిగా నియామకం**



**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ :** సంచార భూసార పరీక్ష కేంద్రం, కడపలో ఎం. నాగరాజు ఉప వ్యవసాయ సంచాలకు లుగా అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఈ పదవిలో ఉన్న ఎం. సుబ్రహ్మణ్యేశ్వర రావు పదోన్నతిపై బాప ట్లకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎం. నాగరాజు మాట్లాడుతూ, భూసార పరిరక్షణ, సేంద్రియ మరియు ప్రకృతి వ్యవసాయం వంటి నూతన సాంకేతిక పద్ధతులపై రైతులకు శిక్షణ ఇవ్వడం ద్వారా, పెట్టుబడి వ్యయాన్ని తగ్గిం చడంతోపాటు నాణ్యమైన ఉత్పత్తులు సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు.యూరియా మరియు ఇతర రసాయన ఎరువుల అనవసర వాడకం వల్ల కలిగే ప్రభావాలను వివరించి, సమతుల్య ఎరువుల వాడకం ప్రాధా న్యతను రైతులకు వివరించి చైతన్య పరచనున్నట్లు తెలిపారు. భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించేందుకు ప్రదర్శన క్షేత్రాలు కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

# ఎర్రబల్లి చెరువుకు నీటి విడుదల



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నికల సమయంలో నల్లపురెడ్డిపల్లి గ్రామ వాసులకు ఇచ్చిన మాటను నిలబెట్టి, కదిరి పట్టం నుంచి హంద్రీ-నీవా సుజల స్రవంతి కాలువల ద్వారా ఎర్రబల్లి చెరువుకు నీరు విడుదల చేశారు. ఈ నీటితో తాగునీటి సమస్య తీరడమే కాకుండా, రైతులు సాగు నీటికి ఇబ్బంది పడకుండా పంటలు వేసుకునే అవకాశం లభించింది. గ్రామంలోని రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ, తమ కష్టాలను గుర్తించి ఈ చర్య తీసుకున్న నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నీటితో పంటలు పుష్కలంగా పండుతాయని, భవిష్యత్తులో కూడా ఇలాగే నీరు అందేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, పులివెందుల టిడిపి ఇన్చార్జి బీటెక్ రవి, తుంగభద్ర హై లెవెల్ కమిటీ చైర్మన్ జోగిరెడ్డి, టిడిపి యువ నాయకుడు విజయ్ కుమార్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యుడు పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పులివెందుల మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకటరామ్ రెడ్డి, టిడిపి నేత విశ్వనాథరెడ్డి, టిడిపి నేత మా భాష మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# పంట సాగులో రైతుకు నష్టాలు

**ఈనెల 8 నుంచి జాతీయ కౌన్సిల్ సమావేశాలు**



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** వ్యవసాయంలో నష్టాలు తప్ప లాభాలు లేవని పాడి పరిశ్రమ మూతపడిందని అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గుర్రం డేవిడ్ రాజ్ పేర్కొన్నారు గ్రామీణ వ్యవసాయ కార్మికుల సమస్యలపై ఈనెల 8 నుంచి 10వ తేదీ వరకు కడప నగరంలోని హరిత హెూటల్ నందు అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐఏడబ్ల్యూయు) జాతీయ కౌన్సిల్ సమావేశాలు జరుగుతాయన్నారు ఈ సమావేశాల కరపత్రాలను గురువారం స్థానిక రాజుపాళెంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గ్రామీణ వ్యవసాయ కార్మికుల సమస్యలపై జరిగే చర్చలు సఫలం కావాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం కడప జిల్లా కమిటీ కోరుకుంటుందన్నారు ఈ జాతీయ కౌన్సిల్ సమావేశాలకు కేరళ పశ్చిమ బెంగాల్ త్రిపుర రాజస్థాన్ తమిళనాడు తదితర 22 రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొంటారన్నారు కేరళ ప్రభుత్వ చైర్ పర్సన్ మాజీ ఎంపీ విజయరాఘవన్ ప్రస్తుత రాజ్యసభ సభ్యులు డాక్టర్ శివదాసన్ బెంగాల్ త్రిపుర మాజీ మంత్రులు హాజరవుతారన్నారు ఈ సమావేశాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు వ్యవసాయ రంగం పాడి పరిశ్రమను అభివృద్ధి చేయాల న్నారు భవిష్యత్ తరాలకు ఆహార ధాన్యాల కొరత రానున్నదని హెచ్చరించారు అం దుకు ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు జిల్లాలో భూకబ్జాలు విపరీతంగా విరిగిపోతు న్నాయని ఎస్సీ ఎస్టీ బీసీ చేతివృత్తిదారులు మైనార్టీ ఒంటరి మహిళ భూములు అన్యాక్రాంతమవుతున్నాయని వాటిని పరిరక్షించాలన్నారు ఈ కరపత్రాల విడుదల కార్యక్రమంలో ఓబయ్య షరీఫ్ పవన్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# డి. అగ్రహారం గ్రామంలో 15 లక్షల వ్యయంతో సిసి రోడ్డు ప్రారంభం

**బ్రహ్మగారిమఠం, మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారిమఠం మండలంలోని రేకలకుంట పంచాయతీ పరిధి డి.అగ్రహారం గ్రామంలో పలుచోట్ల 340 మీటర్ల సిసి రోడ్డు నిర్మాణ పనులు గురువారం ప్రారంభమయ్యాయి. గ్రామంలో 15 లక్షల వ్యయం తో నిర్మించబడుతున్న ఈ రహదారి పనులను మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు, బి.మఠం మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి సూచనలతో, మండల యువ నాయకుడు కనాల మల్లికార్జునరెడ్డి స్వగ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, మండల యువ నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ %-% "కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి. ప్రజల అవసరాలను గుర్తించి ప్రతి గ్రామంలో రోడ్లు, మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నాం. మైదుకూరు శాసనసభ్యులు పుట్ట సుధాకర్ యాదవ్ మార్గదర్శకత్వంలో ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. ఈ డి.అగ్రహారం గ్రామ రహదారి ఆ అభివృద్ధి యాత్రలో ఒక ముఖ్యమైన అడుగు" అని తెలిపారు. గ్రామ ప్రజలు కొత్త రహదారి ప్రారంభమవడంతో ఆనందం వ్యక్తం చేస్తూ, తమ అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు



తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ మాలెపాటి సుబ్బారావు, సింగిల్ విండో చైర్మన్ సాంబశివరెడ్డి, ఏఈ మురళి, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసులురెడ్డి, పంచాయతీ ప్రతినిధులు నాగార్జున, సుధాకర్, నాగయ్య, నాయకులు లగసాని గంగరాజు, పుటాల శివయాదవ్, రామచంద్ర, రామాంజనేయులు, దాసు, నాగిపోగు సుధాకర్, రాజారత్నం, మల్లేశు, బ్రహ్మం సామి తదితరులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటీలో సివిల్స్ ఉచిత శిక్షణ ప్రవేశ పరీక్ష

**వేంపల్లె మేజర్ న్యూస్:** ఆర్జియూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో సివిల్స్ ఉచిత శిక్షణ ప్రవేశ పరీక్షను నిర్వహించారు. గురువారం కోణం ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. పూర్వ విద్యార్థి కోణం సందీప్ 2015 ఏడాదిలో ఇంజనీరింగ్ పూర్తి చేశారు. తన స్వశక్తితో హైదరాబాద్ నగరంలో కోణం ఫౌండేషన్ సంస్థని ఏర్పరచి, ఎంతోమంది పేద విద్యార్థులకు ఉచిత విద్య, సాఫ్ట్వేర్ రంగంలో కొలువులు, అనేక సాంఘీక కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఆర్జియూకేటీ పోటీ పరీక్షల విభాగం ఆ ఫౌండేషన్ సంస్థని సంప్రదిం చి, చాలా మంది విద్యార్థులు సివిల్స్ పరీక్ష శిక్షణకు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, అందుకు సహాయం అందించాలని కోరారు. దీంతో తను చదువుతున్న యూనివర్సిటీ కోసం సహాయం చేస్తామని, యూపిఎస్సీ సివిల్స్ పరిక్షలకు సన్నద్ధం అయ్యే విద్యార్థు లకు ఉచిత శిక్షణ, ఫెలోషిప్ అందించారు. ట్రిపుల్ ఐటీ ఉన్నత విద్య, పోటీ పరీక్షల విభాగం అధికారి డా.కోనప్ప ఆధ్వర్యంలో ప్రవేశ పరిక్షను నిర్వహించారు.

## జీతాలు చెల్లించే వరకు విధులను చేయలేం

### పారిశుధ్య, వాటర్ స్కీమ్ సిబ్బంది సమ్మె నోటీసు



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** తమకు గత ఐదు నెలలుగా జీతాలు చెల్లించని కారణంగా విధులను చేయలేమని స్థానిక పంచాయతీలో పనిచేస్తున్న వివిధ కార్మిక సిబ్బంది తేల్చి చెప్పారు. గురువారం పంచాయతీ కార్యాలయంలో జూ.అసిస్టెంట్ శ్రీనివాసులుకీ సమ్మె నోటీస్ అందజేశారు. జీతాలు రానందున తమ జీవనం ఇబ్బందిగా తయారైందని, అలాగే పదిహేను నెలల పిఎఫ్ కూడా చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిని తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఎమ్మెల్యే మాధవి పంపిణీ



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** కడప నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులకు టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి ద్వారకానగర్‌లోని ఆమె నివాసంలో గురువారం రూ, 79,53,000లకు 79 చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉండి అనారోగ్యాలకు గురైన పేదలకు సీఎం సహాయనిధి ఒక వరమనారు. అర్హత గల వారికి సహాయం సమయానుకూలంగా చేరేలా కృషి చేస్తామని వారు అన్నారు.

## జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన పోలీసు సుహాసిని

### అభినందించిన ఎం.ఈ.ఓ. సుజాత



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కడప జిల్లా, పెండ్లిమర్రి మండలం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మర్రిమాకుల పల్లి యందు ఎస్‌జిటి ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న పోలీసు సుహాసిని "జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు" ఎంపికైన సందర్భంగా సహచర సిబ్బంది మండల విద్యాశాఖ అధికారి సుజాత అభినందనలు తెలిపారు.

## పార్టీ బలోపేతానికి కృషి ప్రతి ఒక్కరికీ గుర్తింపు

### టిడిపి సీనియర్ నేత రఘునాథ్ రెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** పార్టీ అభివృద్ధికి, బలోపేతానికి కృషి ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత రఘునాథ్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన బోరెడ్డి జగన్నాథరెడ్డిని శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ఇంచార్జీ బిటెక్ రవి సహకారంతో ఆ సంస్థ డైరెక్టర్ పదవికి ఎంపిక చేశారన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడి పనిచేస్తున్న జగన్నాథరెడ్డికీ పదవి రావడం సంతోషకరమన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేసి విజయపథంపై నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మహమ్మద్ షబ్బీర్, బాలస్వామిరెడ్డి, వీరభద్ర, శేషారెడ్డి, పివి రమణ, శివకృష్ణారెడ్డి, వేమాకుమార్, తక్కెల షరీఫ్, భాస్కర్, మాబుషరీఫ్, పూల అల్లాబకష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఉర్దూ భాష లేకుండా చేయాలని కంకణం కట్టుకున్నారా..!

### ముస్లిం సమైక్యా వేదిక రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ సలావుద్దీన్



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** మాతృభాషలో విద్యాను అభ్యసించడం ఆయా వర్గాల యొక్క హక్కు. ఆ హక్కును గత ప్రభుత్వం కాలరాస్తున్నదని అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న ప్రస్తుత ప్రభుత్వంలోని పెద్ద పెద్ద నాయకులు గగ్గోలు పెట్టారని ప్రముఖ సంఘ సేవవాకులు, ముస్లిం సమైక్యా వేదిక రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ సలావుద్దీన్ పత్రికా ముఖముగా ప్రభుత్వాన్ని, రాష్ట్ర విద్యాధికారులను అడుగుతున్నారు. ఆ నాయకులు ఆయా విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అండగా నిలుస్తామని ప్రగల్భాలు పలికినారు. చాలామంది తల్లిదండ్రులు విద్యావేత్తలు మేధావులు ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పు పట్టినారు. ఫలితంగా గత ప్రభుత్వము ఉర్దూ మాధ్యమ పాఠశాలల జోలికి రాలేదు. అవి ఉర్దూ మాధ్యమంలోనే కొనసాగుతున్నాయి. మరి ప్రస్తుత ప్రభుత్వం దానికి విరుద్ధంగా ఎందుకు చేస్తున్నది? జిల్లాల ఉప విద్యాశాఖాధికారులు ఉర్దూ మాధ్యమ పాఠశాలకు వెళ్లి, అక్కడి విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడుతూ ఉర్దూ భాషను తక్కువ చేసి చూపుతూ, ఉర్దూ భాషలో చదువుకుంటే ఉద్యోగాలు రావని, ఉన్నత విద్యను చదవలేరని వారిలో ఉర్దూ భాష పట్ల నెగటివ్ భావాలను పెంపొందిస్తున్నారు. ఇది ఎంతవరకు సమంజసం. అదేవిధంగా జిల్లా ఉప విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులకు మౌఖిక ఆదేశాలిస్తూ తల్లిదండ్రుల సమావేశాలు ఏర్పాటు చేసి అందులో ఉర్దూ మాధ్యమం అవసరం లేదు ఇంగ్లీష్ మద్యంలోకి మార్చాలని రెజిల్యూషన్స్ పాస్ చేయించి పంపించాలని ఆదేశాలు జారీ చేస్తున్నారు. దీనిని ఖండిస్తున్నామని సలావుద్దీన్ పత్రిక ముఖముగా ప్రకటించారు.

## శ్రీచైతన్యలో ముందస్తు మిలాద్, టీచర్స్ డే వేడుకలు

### కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో ముందస్తు మిలాద్ ఉన్ నబీ, ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను నిర్వహించినట్లు కరస్పాండెంట్ బి.చక్రపాణి రెడ్డి అన్నారు. గురువారం పాఠశాల ఆవరణలో విధ్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలు, నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కవి డ్యాన్స్, మ్యూజిక్ అకాడమీ విధ్యార్థులు గాంధారి విద్యా నృత్యాన్ని ప్రదర్శించి ఆకట్టుకున్నారు. అలాగే కరస్పాండెంట్ మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయ పాత్ర కీలకమన్నారు. వీరిని గౌరవించడం ద్వారా విధ్యార్థుల్లో క్రమశిక్షణ, జ్ఞానశక్తీ పెరుగుతాయని, వీరి చూపిన బాటలో నడిచి ఉన్నత స్థాయికి చేరుకోవాలని విధ్యార్థులను ఆకాంక్షించారు. అనంతరం ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు చైతన్యరెడ్డి, చేతన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు

కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: వైయస్ఆర్ కడప జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల్లో పనిచేయుచున్న ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులకు, ఉత్తమ అవార్డులు అందజేయడం జరుగుతుందని డీఈవో షంసుద్దీన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ప్రతి ఏటా సెప్టెంబర్ 5వ తేదీన జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయి కమిటీ ద్వారా ఎంపిక కాబడిన ఉత్తమ ఉపాధ్యాయుల వివరములు ఇందువెంట జతచేయడమైనది. 2025వ సంవత్సరానికి గాను సదరు కార్యక్రమం జిల్లా కలెక్టరేట్ సముదాయం నందలి " సభాభవనం" నందు 05.09.2025 వ తేదీన ఉదయము 10.00 గంటలకు జరుపబడుతుంది. కావున ప్రతి ఒక్కరూ హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి డా. షంషుద్దీన్, తెలియచేశారు.

## డైరెక్టర్ పదవి హరిప్రసాద్‌కు ఇచ్చి బలిజలను అవమానపరిచారు

### జిల్లా బలిజ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నాగరాజు



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** టిడిపి ఆవిర్భావం నుండి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డ టిడిపి సీనియర్ నాయకులు బాలిశెట్టి హరిప్రసాద్ కు వేర్ హౌస్ డైరెక్టర్ పదవి ఇచ్చి, బలిజ సామాజిక వర్గాన్ని కించపరిచారని జిల్లా బలిజ సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగరాజు తీవ్రస్థాయిలో ఆరోపించారు. హరీష్ గా గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కడప జిల్లాలో బలిజలు 27% ఉన్నారని, గతంలో బలిజలకు సముచితస్థానం కల్పించారని ఆయన గుర్తు చేశారు. 2024లో బలిజలు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కృషి చేశారన్నారు. 2024లో వైఎస్ సార్ సీఎంగా ఉన్నప్పుడు 2019లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఏ నాయకుడు స్పందించినప్పుడు హరిప్రసాద్ స్పందించి ప్రజల తరపున పోరాడి 14 రోజులు జైలు శిక్ష అనుభవించారని, 20 కేసులు బనాయించడం జరిగిందన్నారు. 2024 ఎన్నికల్లో మాధవి రెడ్డి గెలుపు కోసం 23 రోజులు ఆహర్నిశలు కృషి చేశారని, ప్రతిపక్షంలో కీలకంగా వ్యవహరించినా ఉమ్మడి జిల్లాలో బలిజలకు అన్యాయమే జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. బలిజలకు ఎందుకు గుర్తింపు ఇవ్వడం లేదని ఆయన అనుమానాన్ని వ్యక్తపరిచారు. ఇప్పటికైనా టిడిపి అధిష్టానం మేలుకొని బలిజలకు సముచిత స్థానం కల్పించాలని ఆయన కోరారు.

## మాతృదేశానికి మోడీ దగా

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పట్టాన్ మహమ్మద్ అలీ ఖాన్ ధ్వజం



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** ఎన్నికల్లో గెలుపు కోసం తన కన్న తల్లిని కాంగ్రెస్ పార్టీ, ఆర్.జె.డి పార్టీల నేతలు దుర్భాషలాడినట్లు అబద్ధాలు వల్లిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దగా చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ధ్వజమెత్తారు. అంతేకాకుండా ఓటు దొంగతనంతో భారతదేశాన్ని, ప్రజాస్వామ్యాన్ని కూడా ఘరానా మోసం చేస్తున్నాడని విమర్శించారు. కడపలోని తన కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాహుల్ గాంధీ అంటే ఆర్ఎస్ఎస్, బిజెపి, నరేంద్ర మోడీ, అమిత్ షా ఇతర నేతలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారన్నారు. సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న బీహార్ రాష్ట్రంలో కూడా సుమారు 75 లక్షల మంది ఓటర్లను తొలగించి వాటి స్థానంలో దొంగ ఓట్లను చేర్చారని ఆరోపించారు. దేశంలో ముస్లింలు, దళితులపై కూడా దమనకాండ సాగిస్తున్నారని సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమల్ భాష విమర్శించారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ రమణయ్య మృతి




**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలం గానుపెంట పంచాయతీ రౌతుపల్లె గ్రామానికి చెందిన రమణయ్య(44 సం"లు) గురువారం మృతి చెందారు. ఇతను10 సం"గా ఉపాది హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన పార్థివ దేహానికి ఏపీవో రవీంద్రారెడ్డి, ఈసీ ఖాజా లు సందర్శించి, ప్రభుత్వం తరపున దహన సంస్కారాలకు రూ.15,000 వారి కుటుంబ సభ్యులకు ఇవ్వడం జరిగింది. తదుపరి ప్రభుత్వం తరపున రావాల్సిన సహాయ సహకారాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్ లు మరియు ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణంలో గురువుదే కీలక పాత్ర

**ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి**




**కడప రూరల్, మేజర్‌న్యూస్:** సమాజ నిర్మాణంలో గురువులు కీలక పాత్ర పోషిస్తారని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాధవి పేర్కొన్నారు. గాంధీనగర్ హైస్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవం వేడుకల్లో ఇంటాక్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం గురువులను సత్కరించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువుల అంకితభావం విద్యార్థుల భవిష్యత్తును నిర్మిస్తుందని, ఉపాధ్యాయ దినోత్సవం ద్వారా వారి సేవలను గౌరవం తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఏ రంగానికైనా ఉన్నతమైన వ్యక్తిని అందించేది విద్యారంగమే అని అన్నారు. చదువు సభ్యత, సంస్కారం నేర్పుతుందని, ఆ మార్గంలో నడిపించేది గురువు మాత్రమే అన్నారు. తల్లి, తండ్రి తరువాత గురువని అంతటి స్థానం గురువుకు కల్పించబడిందని చెప్పారు. అనంతరం గురువులను దశ్శాలవాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైవియు ప్రిన్సిపల్, కోట రెడ్డి, ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్, క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వేలం పాటలో గణేష్‌లడ్డు దక్కించుకున్న నారకట్ల చంద్ర,కంచురెడ్డి మురళి



**కడప, మేజర్‌న్యూస్ :** కడప పట్టణంలోని మృత్యుంజయ కుంట రాజుల వీధిలోని వినాయక లడ్డు వేలం పాటలో నారకట్ల చంద్ర 90,000కు మొదటి లడ్డు దక్కించుకున్నారు. 2వ కవ్వ లడ్డు కంచురెడ్డి మురళి రూ.45,000లకు వేలం పాటలో దక్కించు కున్నారు. గురువారం గణేష్ నిమజ్జనం సందర్భంగా వినాయక ప్రతిమ ఊరేగింపు మునుపు నిర్వహించిన వేలం పాటలో వీరిద్దరూ లడ్డును దక్కించుకోవడంతో రాజుల వీధిలోని ప్రజలు గజమాలతో సన్మానించి ఊరేగింపుగా తీసుకెళ్లారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రామకృష్ణ నాయుడు, నరేష్ రాజు, ప్రభాకర్ రాజు, రామునాయుడు, రాజా నాయుడు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# కష్టపడే వారికి పార్టీ ప్రతిఫలాలను అందిస్తుంది

**పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా గడ్డం అమర్నాథరెడ్డి**



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో కష్టపడి పనిచేసిన వా రికి పార్టీ ప్రతి ఫలాలను అంది స్తుందని పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్గా ప్రకటించబడినటువంటి గడ్డం అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత నామినే టెడ్ పదవుల భర్తీ ప్రక్రియ వేగవంతం కాగా తాజాగా ఏపీ వ్యవసాయ రంగానికి మరింత చేయూత నిచ్చే లక్ష్యంలో భాగంగా గురువారం ప్రకటించబడినటువంటి 18 మార్కెట్ యార్డ్ చైర్మన్ నియామకాలకు సంబంధించి రెండు జనసే నకి ఒకటి బిజెపికి మరియు 15 టిడిపి అభ్యర్థులకు కేటాయించగా పులివెందుల కు సంబంధించి పార్టీ అధికారంలో లేనప్పటి నుండి పార్టీ శ్రేయస్సు కోసం తన వంతు ప్రయత్నం చేసిన గడ్డం అమర్నాథ్ రెడ్డిని పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్గా ప్రకటించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి విద్యా శాఖ మంత్రి లోకేష్‌కి జిల్లా ఇన్చార్జి మంత్రి సవితకి పులివెందుల ఇంచార్జ్ బీటెక్ రవికి, మాజీ పులివెందుల పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మ ణపల్లి వెంకట్రామిరెడ్డి హజ్ కమిటీ మెంబర్ మహబూబ్ బాషా పార్టీ వర్గాలకి అమర్నాథ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# రేషన్ బియ్యం స్వాధీనం

**చెన్నూరు మేజర్‌న్యూస్:** అక్రమంగా తరలించేందుకు నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ కృష్ణారెడ్డి తెలిపారు.సీఐ తెలిపిన వివరాల మేరకు చెన్నూరులోని రాజుల కాలనీ వద్ద అక్రమంగా తరలించేందుకు సిద్ధంగా ఉన్న చెన్నూరు వనం వీధికి చెందిన కాటం వీర బ్రహ్మయ్య అనే వ్యక్తి చెందిన రేషన్ బియ్యం తరలిస్తున్న లారీతో పాటు అందులో ఉన్న 170 బస్తాల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

# ఉల్లి పై జగన్ ముసలి కన్నీళ్లు

**టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి**



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ కడప జిల్లా పర్యటన రోజు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పులివెందులలో పర్యటించి ఉల్లి పంటను ప్రభుత్వం కొనుగోలు చేయాలని, ఉల్లి పై ముసలి కన్నీళ్లు కారుస్తున్నారని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ద్వారకా నగర్ లోని ఆయన నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిరంతరం రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, రైతు సంక్షేమానికి పనిచేస్తుందని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం ఏనాడైనా రైతుల గోడు పట్టించుకుందా అని ప్రశ్నించారు. మామిడి కొనుగోలు చేయలేదని ఆయన గుర్తు చేశారు. ఉల్లికి గిట్టుబాటు ధర కల్పించాలని, అవసరమైతే స్టోరేజ్ చేసేలా ఫెర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు స్పష్టంగా చెప్పారన్నారు. చెప్పిన మూడు రోజులకు జగన్ ఉల్లిపై మాట్లాడడం అవగాహన రాహిత్యమే అన్నారు. హంద్రీనీవా నుండి పులివెందుల ఎర్ర చెరువుకు మీరు విడుదల అయిందని, ఒక్కరోజు అయినా నీ నియోజకవర్గానికి మీరు ఇచ్చారా అని జగన్ సూటిగా నిలదీశారు. లోకేష్ హెరిటేజ్ మాది కాదు అని చెప్పాడని, భారతి సిమెంట్ పరిశ్రమ మాది కాదు అని చెబుతారా, సిమెంటు తక్కువకు ఇవ్వగలరా అన్నారు. సచివాలయాల్లో, ప్రభుత్వ ఆసుపత్రిలో, వాలంటరీలకు పత్రిక పంపి సొమ్ము చేసుకున్నారని విమర్శించారు. వర్షాలు పడుతున్నాయని, రైతులు పంటలు సాగు చేసుకున్నారని, రాకంలో ఎక్కడ యూరియా కొరత లేదన్నారు. ఏదో ఒకటి చెప్పే ప్రజలను తప్పుదో పట్టించాలన్నదే ఆ పార్టీ నాయకుల ఉద్దేశం అన్నారు. చెప్పిన హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు అవుతుంటే ఆ పార్టీ నేతలకు మతిభ్రమించి విమర్శిస్తున్నారని వారి విమర్శలను తిప్పి కొట్టారు.

# వైభవంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మాస కళ్యాణ మహోత్సవం




**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం నందు నూతనంగా నిర్మించబడిన కళ్యాణ మండపంలో శ్రీ గోవింద మాంబా సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మహాస కళ్యాణ మహోత్సవాలు ఘనంగా నిర్వహించినట్లు మేనేజర్ ఈశ్వరయ్య చారి తెలిపారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఎనిమిదో తరం మనవడు పూర్వపు మఠాధిపతి జేష్ట కుమారుడు శ్రీ వెంకటాద్రి స్వామి ,శాశ్వత మాస కల్యాణ ఉభయ దాత నల్లపాటి వినగ వేంకట శరత్చంద్ర ధర్మపత్ని అరుణకుమారి హైదరాబాద్ వాస్తవ్యులు, తాత్కాలిక మాస కళ్యాణం ఉభయ దాతలు జి సరళ నరసింహారెడ్డి , జి హారిక చంద్ర ప్రకాష్ రెడ్డి ,జి భార్గవి సూర్యప్రకాశ్ రెడ్డి, జె. సంధ్యా ప్రకాశ్ రెడ్డి వీరు మహబూబ్నగర్ వాస్తవ్యులు, టి.కే.శాంత జగదీష్ బెంగళూరు వాస్తవ్యులు ,రెడ్యం వెంకట అనూష బ్రహ్మానంద రెడ్డి బెంగళూరు వాస్తవ్యులు, మరియు కుడిపూడి దేవి పద్మ కుమారి శ్రీనివాసరావు కోనసీమ వాస్తవ్యులు ఉభయ దాతల సహాయ సహకారాలతో నిర్వహించడం జరిగినది. ఈ కళ్యాణ మహోత్సవంలో పూర్వపు మఠాధిపతులు వారి జేష్ట పుత్రులు నొస్సం వెంకటాద్రి స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి, హోమాలు శ్రీ గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్ధాంతలు, పూజారులు, భక్తులు, మఠం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## పైప్ లైన్ మరమ్మతులు చేయించిన సర్పంచ్ యనమల సుధాకర్



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల పట్టణంలో దాదాపు 24 కోట్ల రూపాయల నిధులతో రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న తరుణంలో జెసిపితో గుంతలు తీస్తుండగా, పంచాయతీ నీరు సరఫరా అయ్యే పైప్ లైన్ పూర్తిగా డ్యామేజీ అయింది. మేజర్ పంచాయతీలో నీటి సరఫరా ఆగిపోయింది. మేజర్ సర్పంచ్ యనమల సుధాకర్ వెంటనే స్పందించి పైప్ లైన్ మరమ్మత్తులు చేయించారు. పట్టణంలో ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా ఆయన వెంటనే స్పందించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఎరువుల దుకాణాలు ఆకస్మిక తనిఖీ



**చెన్నూరు, మేజర్‌న్యూస్:** చెన్నూరులోని ఎరువుల దుకాణాలను గురువారం విజిలేన్స్ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ బి.గీతావాణి,మండల వ్యసాయ అధికారి శ్రీదేవి,సీఐ కృష్ణారెడ్డి లతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేపట్టి ఎరువులు,మందులు పరిశీలించి రైతులకు ఎంత స్టాకు మందులు,ఎరువులు అమ్మారని రికార్డు తనిఖీ చేశారు.ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించాలని దుకాణ యజమానులకు హెచ్చరించారు. అలాగే చెన్నూరు రైతు సేవా కేంద్రంలో యూరియా పంపిణీ విధానాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సీఐ కృష్ణారెడ్డి,వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వం పోస్టుల భర్తీకి ఒకచోట అనుమతిస్తే మరొక చోట పోస్టింగ్స్

**ఆర్సీఏం యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపాలి**
**ఆర్ సి ఏం స్కూల్స్ యాజమాన్యం, విద్యాశాఖ అధికారులు కుమ్మక్కు అయ్యి అధ్యేచ్ఛగా అక్రమాలు**
**తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి**
**ఆర్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కడప డిఈఓ కార్యాలయం వద్ద ఆందోళన**







**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** గురువారం కడపలోని డిఈఓ కార్యాలయం వద్ద ఆర్ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. అనంతరం డిఈఓ షాంసుద్దీన్‌కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లాలో ఆర్ సి ఏం యాజమాన్య ప్రభుత్వ అనుమతులతో గత సంవత్సరం ఎయిడెడ్ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశారు. ఇవి కూడా ఎక్కడ రోస్టర్ పాయింట్స్ పాటించకుండా. అదేవిధంగా ఆర్సిఏం యాజమాన్యం ఇంకా భరితెగించి ఆర్జెడి, డిఈఓ అనుమతులు ఇచ్చిన ఆదేశాలను పక్కన పెట్టి, ఆర్సీఏం యాజమాన్యం రోస్టర్ పాయింట్లను, పాఠశాలలను, ప్రాంతాన్ని తారుమారు చేసి ఇష్టం వచ్చి నట్లు ఉద్యోగాలు ఇచ్చారు. మైదుకూరు మండలం కనిగిరి లో ఇవ్వాల్సిన పోస్టులను కడపలోని సెయింట్ జోసెఫ్ స్కూల్‌లో ఇక్కడివి అక్కడ అన్నట్లు ఇష్టం వచ్చినట్లు పోస్టింగ్ లు ఇచ్చారు. అదేవిధంగా ప్రభుత్వ నిబంధనల నోటిఫికేషన్ ప్రకారం ఇచ్చిన పోస్టులను భేకతారు చేస్తూ కడప, మైదుకూరు, పోరుమామిళ్ల ఇలా చాలా మండల ఏంఈఓ లతో ఆర్సీఏం యాజమాన్యం కుమ్మకు అయ్యి ఖజాన శాఖ వారిని కూడా బోల్తా కొట్టించి జీతాలు తీసుకుంటున్నారు. ఇలా ప్రభుత్వం ఒక చోట పోస్టుల భర్తీ కి అనుమతులు ఇస్తే, ఆర్సీఏం యాజమాన్యం మరొకచోట తమకు ఇష్టం వచ్చిన వారికి పోస్టులను ఇచ్చి ఏద్దేచ్ఛాగా అక్రమాలకు పాల్పడుతున్నారని, వారి పైన విచారణ జరిపి, క్రిమినల్ కేసులు నమోదు చేసి, జైలు పంపాలని డిమాండ్ చేశారు. అంత వరకు పోరాటం చేస్తామని హెచ్చరించ్చారు.

# ఐక్యత చాటిచెప్పే సంచిక అభినందనీయం

**ప్రముఖ వైద్యుడు డా.ఎస్ఎఫ్ బాషా**
**మతాన్ని తెచ్చి ప్రజల మధ్య విభేదాలు**
**ఆప్‌కి అవాజ్ రాష్ట్ర కార్యదర్శి మగ్బూల్ బాషా**



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ప్రస్తుతం ఎక్కడ చూసినా ఐక్యతను విచ్ఛిన్నం చేసే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఐక్యతను చాటి చెప్పే విధంగా ఆప్ కి అవాజ్ కమిటీ ఆధ్వర్యంలో సంచిక విడుదల అభినందనీయం అని మాజీ జడ్పీటీసీ సభ్యుడు, ప్రముఖ వైద్యుడు డా.ఎస్ఎఫ్ బాషా కొనియాడారు. గురువారం ఆ కమిటీ రాష్ట్ర సభ్యులు ముద్రించిన ఇస్లామిక్ ఇయర్ ప్రత్యేక సంచికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సంచికను మేధావులు ఐక్యత చాటిచెప్పె విధంగా రచించారని, ప్రస్తుతం నెలకొన్న పరిణామ, పరిస్థితులు తెలుసుకునేందుకు ఎంతో దోహద పడుతుందన్నారు. అనంతరం ఆ కమిటీ రాష్ట్ర కార్యదర్శి మగ్బూల్ బాషా మాట్లాడుతూ కొన్ని ప్రాంతాల్లో మైనారిటీ ముస్లిం, దళితులపై అనేక రకాల దాడులు జరుగుతున్నాయని, లౌకిక ప్రజాస్వామ్యంలో కొంతమంది మతాన్ని తెచ్చి ప్రజల మధ్య విభేదాలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. దేశంలో ఉన్న ప్రతి ఒక్కరూ భారతదేశ పౌరులని, లౌకిక ప్రజాస్వామ్యం, సర్వమతాలకు అధిపత్యం వహిస్తున్న దేశమని వివరించారు. దేశ ఐక్యతకు ఎంతోమంది తమ మతాలు, కులాలను పక్కన పెట్టి ప్రాణ త్యాగం చేశారని, అలాంటి మహానుభావులు గల దేశమని విశ్లేషించారు. అనుభవజ్ఞులైన మేధావులచే ప్రస్తుత పరిణామాలపై, భవిష్యత్‌లో జరిగే విధానాలపై పుస్తక రూపంలో ముద్రించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆప్ కి అవాజ్ గౌరవ సలహాదారు డా.కరిముల్లా, బాబా ఫకృద్దీన్, గఫార్, మస్తాన్, సాదీక్ వలి తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీ రంగనాథ స్వామి వారి కళ్యాణం

**హంస వాహనంపై శ్రీ రంగనాథ స్వామి**



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందులలో వెలిసిన శ్రీ రంగనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం శ్రీ రంగనాథ స్వామి, శ్రీదేవి ,భూదేవి అమ్మ వార్ల కళ్యాణం శుక్రవారం నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణరాజెస్ శర్మ తెలిపారు. గురువారం స్వామివారు హంస వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఈరోజు ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు సోమే పల్లె కృష్ణ రాజేష్ శర్మ ఆధ్వర్యంలో అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం హంస వాహనంపై కొలువుతీరిన శ్రీ రంగనాథ స్వామి వారికి కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ కార్యక్రమాల్లో ఉభయదారులు ,భక్తులు, ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి, ఈవో కొట్టే వెంకటరమణ, శ్రీ రంగనాథ ట్రస్ట్ సీఈఓ అల్లం రంగనాయకులు రాయల్, ఆలయ సిబ్బంది పురుషోత్తం విజయకుమార్, చల్ల చంద్రశేఖర్ నాయుడు ధర్మకర్తలు పాల్గొన్నారు. శ్రీ రంగ నాథ స్వామి నూలు పూజ ఉత్సవాలలో భాగంగా చివరి రోజైన శుక్రవారం శ్రీ రంగనాథ స్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్ల కళ్యాణాన్ని చల్లా వంశీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు చల్ల చంద్రశేఖర్ నాయుడు, ఈవో వెంకటరమణ తెలిపారు. కళ్యాణం తర్వాత స్వామివారి అన్న ప్రసాదం, తీర్థప్రసాదాలను అందజేయనున్నట్లు వారు వెల్లడించారు. ఈ కార్యక్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని వారు విజ్ఞప్తి చేశారు.

# హెూమ్ గార్డు కుటుంబానికి ఆర్థిక సాయం



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** మానవత్వం, ఐకమత్యం కేవలం మాటల్లోనే కాదని జిల్లాలోని హెూమ్ గార్డులు నిరూపించారు. తమతో కలిసి విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన హెూమ్ గార్డుకు అండగా నిలబడి అభినందనలు అందుకున్నారు. వివరాల్లోకి వెళ్తే..ప్రొద్దుటూరు పట్టణంలో కమ్యూనికేషన్ విభాగంలో హెూమ్ గార్డుగా విధులు నిర్వర్తిస్తూ ఇటీవల టి.విజయరాజు( హెచ్.జి 85) పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆయనకు తోడుగా నిలిచేందుకు జిల్లాలోని హెూమ్ గార్డులందరూ ముందుకు వచ్చారు. స్వచ్ఛందంగా ఒకరోజు వేతనాన్ని వితరణగా ఇచ్చి పోగు చేసి రూ. 4,14,640 సేకరించారు. ఈ ఆర్థిక సాయాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం జిల్లా ఎస్.పి అశోక్ కుమార్ చేతుల మీదుగా రూ. 4,14,640 చెక్కును టి.జయరాజు కుటుంబానికి అందచేశారు. ఈ సందర్భంగా హెూమ్ గార్డుల ఐకమత్యాన్ని, వారి గొప్ప మనసును జిల్లా ఎస్.పి ప్రత్యేకంగా అభినందించారు. పదవీ విరమణ పొందిన హెూమ్ గార్డు కుటుంబ యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్.ఐ శ్రీశైల రెడ్డి పాల్గొన్నారు.

# మా కుమారుని వివాహ వేడుకలకు హాజరు కావాలి

**ఎంపీకి వివాహ ఆహ్వాన పత్రికను అందజేసిన కౌన్సిలర్ కోడి రమణ**



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని విజయ గార్డెన్స్‌లో ఈనెల 29వ తేదీ జరగబోయే సాకే రాధ, సాకే వెంకటరమణ (కోడి రమణ) కుమారుడు సాకే వంశీ, తలుపుల శశికళ లవివాహ వేడుకలకు హాజరుకావాలని గురువారం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి నివాసంలో ఆయనను కలసి మొదటి శుభలేఖను ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా 29వ తేదీ జరగబోయే తన కుమారుని వివాహ వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపీని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ 29 జరగబోయే వివాహ వేడుకలకు తప్పకుండా హాజరవుతారని ఆయనకు తెలిపారు. వివాహ పత్రిక అందజేసిన వారిలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు, పార్నపల్లి కిషోర్, సాకే రాయుడు, కనక, శీను తదితరులు పాల్గొన్నారు.

# అవార్డు గ్రహీతలకు అభినందనలు



**కలసపాడు, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా విద్యాశాఖ ప్రకటించిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు కలసపాడు మండలం కు చెందిన జె మెర్సీ మారిని ఎస్ వి సత్యనారాయణ సి వీరారెడ్డి ఎంపిక కావడం పట్ల ఎస్టియు మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సి వెంకటరెడ్డి బి ఎన్ వి ప్రసాద్ లు హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని జడ్పీహెచ్ఎస్ రఘువరమాపురం ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తున్న జె మెర్సీ మాలిని పుల్లారెడ్డి పల్లెలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా పనిచేస్తున్న ఎస్వీ సత్యనారాయణ గంగాయపల్లె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా పనిచేస్తున్న సి వీరారెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకుఎంపిక కావడం జరిగిందన్నారు ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ ఈ అవార్డుతో తమపై మరింత బాధ్యత పెరిగిందన్నారు వారు పని చేస్తున్న పాఠశాలల యందలి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

# శ్రీశ్రీ హెూలిస్టిక్ హాస్పిటల్ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోండి




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక గాంధీ రోడ్డు లోని శ్రీశ్రీ హెూలిస్టిక్ హాస్పిటల్‌లో అందించే వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రొద్దుటూరు, పరిసర ప్రాంతాల ప్రజలకు కార్డియాలజిస్ట్ డాక్టర్ రాజశేఖర్ వర్మ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక హాస్పిటల్ నందు విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 2025 నుండి హెూలిస్టిక్ హాస్పిటల్ నందు అన్ని రకాల అత్యాధునిక వైద్య సేవలు ప్రవేశపెట్టారని, ఎమర్జెన్సీ చికిత్సలు, స్టంట్ అమర్చే వైద్య సేవలు అందుబాటులో వున్నాయని, ఇప్పటికే దాదాపు 250 మందికి ఈ తరహా చికిత్సలు విజయవంతంగా నిర్వహించామని, అదేవిధంగా పట్టణానికి చెందిన ఎస్ .కాజా బి అనే మహిళకు టెంపరరీ ఫేస్ మేకర్ అమర్చి రెండు రోజులు పరీక్షించి గుండె వేగం, బిపి సరియైన పద్ధతిలోకి రాకపోవటం వలన పర్మనెంట్ పేస్ మేకర్ అమర్చటం జరిగిందని వివరించారు. ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచితంగా గుండె సంబంధిత ఆపరేషన్లు చేస్తామని తెలిపారు. కావున ప్రొద్దుటూరుతో పాటు దువ్వూరు, జమ్మలమడుగు, పులివెందల, ముద్దనూరు పరిసర ప్రాంత ప్రజలందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సీఈఓ శరత్ బాబు, జనరల్ మేనేజర్ నరసింహారావు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడు డా. పోలీ సాయినాథ్ రెడ్డి



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల జాబితాను ప్రకటించింది. ఈ సందర్భంగా ఈ ఎస్.సి. ప్రభుత్వ పాలిటెక్నిక్, నంద్యాలలో లెక్చరర్‌గా పనిచేస్తున్న డా. పొలి సాయినాథ్ రెడ్డి లెక్చరర్ విభాగంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందు కున్నారు. డా. సాయినాథ్ రెడ్డి ఐఐటి మద్రాస్లో ఎం.టెక్ పూర్తి చేసి, జేఎన్ టీయూ అనంతపురంలో పీహెచ్.డి చేశారు. ఈయనది కొర్లకుంట గ్రామం, ఓబులవారిపల్లి మండలం, అన్నమయ్య జిల్లా. ఈ నెల 5వ తేదీన విజయ వాడలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్వయంగా సత్కరించి, మొమెంటో అందజేయనున్నారు.